01ATP08_01ATP08.qxd 08-10-2025 PM 10:51 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 09 అక్టోబర్ 2025 | పేజీలు : 04

- ఉరవకొండలో సూపర్ మార్కెట్ తనిఖీ చేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్
- మహిళలకు జీఎస్టీ తగ్గింపుపై చేకూరే ప్రయోజనాలను వివరించిన మంత్రి
- నరేంద్ర మోదీ, చంద్రబాబు ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేస్తాయని వెల్లడి

జీఎస్టీ పన్నులు తగ్గింపుతో ప్రతి కుటుంబానికి, ప్రతి ఒక్కరికీ ప్రయోజనం

జీఎస్టీ స్లాబుల తగ్గింపుల గూర్చి మహిళలకు తెలియజేస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, అక్టోబర్ 8 ప్రభాతవార్త

జీఎస్టీ స్లాబ్ రేట్ల తగ్గింపుతో ప్రతి కుటుంబానికి, ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. జీఎస్టీ సంస్కరణల కారణంగా రోజూ వాడే టూత్ పేస్టులు, సబ్బులు మోదలు మధ్య తరగతి ప్రజలు వాడే ఫ్రిజ్జులు, ఏసీల ధరలు సైతం తగ్గాయన్నారు. ఉరవకొండ పట్టణంలోని గుంతకల్లు రోడ్డులోగల శిరిడిసాయి సూపర్ మార్కెట్‌ను బుధవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి అందులోని వస్తువుల ధరలను పరిశీలించారు. ఈ సందర్భంగా సూపర్ మార్కెట్‌లోని వినియోగదారులు, ఆ ప్రాంతానికి చెందిన మహిళలకు జీఎస్టీ తగ్గింపులను తెలియజేసి తద్వారా చేకూరే ప్రయోజనాలను వివరించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో

మిగతా 2లో...

పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకంను అమలు చేయండి

- జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, అక్టోబర్,8 ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా రైతులకు పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం ను క్షేత్రస్థాయిలో అమలుపరచి రైతులకు ప్రయోజనం కలిగేలా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో పీఎం ధన్ ధాన్య యువజన పథకంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం ధన్ ధాన్య యువజన పథకంను జిల్లాలో పక్కాగా అమలు చేయాలని, పథకం యొక్క ప్రయోజనాలు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో ధన్ ధాన్య యోజన సమితీలను గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లాస్థాయి సమితీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎంత మేరా వ్యవసాయ భూమి ఉందని, ఎంత మేర పంటలు పండిస్తున్నారని, ఎంత ఉత్పాదకత వస్తున్నదని తదితర వివరాలను నివేదికల ద్వారా సమర్పించాలని ఆదేశించారు. ఆయా శాఖల సమన్వయంతో ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు జరిగి ప్రయోజనం పొందేల చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గ్రామస్థాయి, మండల స్థాయి జిల్లాస్థాయి లలో వర్క్ షాపులు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఇందుకు సంబంధించి నిన్నిత ఫార్మేట్ ను తయారు చేసుకొని క్షేత్రస్థాయికి వెళ్లి వివరాలను సంపూర్ణంగా సేకరించాలని, అలాగే ఫోటో, వీడియో క్లిప్లతో నివేదికను సమర్పించాలని అన్నారు. డిస్టిక్ యాక్షన్ ప్లాన్ చేసి ఇవ్వాలన్నారు. బేస్ లైన్ దాటాను సేకరించాలన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో ఉన్న లోటుపాట్లను గుర్తించి ఏ విధంగా చర్యలు తీసుకోవాలన్న విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతుల పంటల ఉత్పత్తి పెరగడానికి తగు చర్యలు తీసుకోవాలని, ఉత్పత్తి అయిన పంట మార్కెట్లో లాభం వచ్చే విధంగా తీసుకోవాలని అన్నారు. జిల్లాలో తక్కువ నీటితో మంచి పంటలు వచ్చే విధంగా రైతులలో ప్రోత్సాహాన్ని కల్పించాలన్నారు. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలోని సిబ్బందితో పనులు చేయించుకోవాలని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి నీరు ఎంతో అవసరమని అందుకు సంబంధించి జల వనరుల శాఖ నీటిని సమృద్ధిగా వ్యవసాయానికి అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి సంరక్షణ పనులను చేయాలని అన్నారు. భూగర్భ జలాలను పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సదరు నివేదికలన్నీ ప్రతినెల ఒకటవ తేదీ నుండి 5వ తేదీ లోపల నివేదికలు పంపాలని అన్నారు. అలాగే ఇందుకు సంబంధించి ప్రతిపాదనలను పంపాలని అన్నారు. అలాగే ఆయా శాఖలలో వేకెన్సీ పొజిషన్ను తెలుపుతూ పోస్ట్ భర్తీలకు ప్రతిపాదనలు చేయాలని తెలిపారు. జిల్లాలో రైతులు పండించిన పంటలకు అధిక శాతం దిగుబడి వచ్చేలా, వచ్చిన దిగుబడికి లాభం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతులకు గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లాస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, వర్క్ షాపులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, సిపిఓ విజయ్ కుమార్, డిఆర్డిఏ పిడి నరసయ్య, జిల్లా నైపుణ్య అధికారి హరికృష్ణ, నీటిపారుదల శాఖ, మత్స్యశాఖ, ఏపీఎంఐపి, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డిటికే కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

- భరోసా ఇచ్చిన ఎమ్మెల్యేలు - ఆర్డిటి డైరెక్టర్ మాంచూ ఫెర్రర్‌ను కలిసిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు

ఆర్డిటి డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌తో మాట్లాడుతున్న ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు

అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం ఆర్‌డిటి మైదానంలో జర్నలిస్టుల స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టుల క్రికెట్ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరైన సందర్భంగా సత్యసాయి, అనంతపురం జిల్లాల ఎమ్మెల్యేలు ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచూ ఫెర్రర్‌ను బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆర్‌డిటి సంస్థకు అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీతోపాటు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి ,బండారి శ్రావణి ,ఎమ్మెస్ రాజు అమిలేని సురేంద్రబాబు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ప్రత్యేకంగా మంచు ఫెర్రర్‌కు భరోసా ఇచ్చారు. పేదల పక్షాన సేవలందిస్తున్న ఆర్టీసీ సంస్థను అన్ని విధాలుగా కాపాడుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఆర్డిటి సంస్థకు ఎస్సీఆర్ఏ రెన్యువల్ కోసం ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతోనూ మంత్రులు, ఎంపీలు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో ఉన్న మంత్రులు, అనంతపురం సత్యసాయి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆర్‌డిటి సంస్థ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచు ఫెర్రర్, విశాల ఫెర్రర్ దంపతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి

- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యేలు

శింగనమల, అక్టోబర్ 8 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని అలంకరాయుని పేట గ్రామంలో 92 లక్షల వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశ్వర్లతో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శిలాఫలకాన్ని

మిగతా 4లో...

నెలవారీ నేర సమీక్షా సమావేశం : జిల్లా ఎస్పీ పి.జగదీష్

జిల్లా పోలీసులతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ జగదీష్, తాడిపత్రి అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్,సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులు

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 8 ప్రభాతవార్త

స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్షించిన ఎస్పీ . కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే

మిగతా 2లో...

ఘనంగా ముగిసిన ఆర్వేడు పట్నం పెదయ్య స్వామి జల్ది పూజ,యల్లమ్మ సాగు ఉత్సవాలు

జలదికి ఊరేగింపు గా వెళ్తున్న దేవుళ్ళ, ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్,పరిటాల శ్రీరామ్.చిలకం మధుసూదన్ రెడ్డి

తాడిమర్రి అక్టోబర్ 8 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఆరువేడు పట్నం పెదయ్య స్వామి జలది, మరియు యల్లమ్మ, పెద్దమ్మ స్వామి సాగు మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అనేక గ్రామాల నుండి కురుబల ఆరాధ్య దేవుళ్ళు, గురువులు, స్థానిక ఆర్వేటి కుల బాంధవులు, కురుబ కుల అతిథులు వేలాదిగా తరలివచ్చారు. ఈ వేడుకలలో భాగంగా పెద్దయ్య స్వామికి పుణ్యాహవచనం, గంగపూజ, రుద్రాభిషేకం, బిందె పూజ, మహా మంగళ హారతి, ఇచ్చి బలిహారం గావించారు. అలాగే ఎల్లమ్మ పెద్దమ్మ దేవతలకు పంచామృత అభిషేకం, గంగ పూజ నిర్వహించి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఈ వేడుకలకు వేలాదిగా తరలివచ్చిన భక్తులకు పెద్దయ్య స్వామి ఇల కాపుల ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేసి పెద్ద ఎత్తునఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి, తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, సత్యసాయి జిల్లా కురుబ సంఘం నాయకులు సామకోటి ఆదినారాయణ, మాజీ మంత్రి శంకరనారాయణ, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి, తోపాటు వేలాదిగా భక్తులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

ఉత్సవాల్లో పాల్గొన్న గోరంట్ల మాధవ్, శంకర్ నారాయణ, తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

నాటి సంఘాలే చెప్పాయి..చేనేతలే సమిధలని..!

- రూ. 10 కోట్లకు పైగా నాటి బోగస్ సొసైటీల రుణమాఫీకి సన్నాహాలు
- మళ్లీ సొసైటీల పేరుతో అసలైన కార్మికుల కళ్లకు గంతలు
- నాటి నగుబాటు నుంచి పాఠం నేర్వని చేనేత జౌళి శాఖ

మూలకు చేరుతున్న మగ్గాలు

తాడిపత్రి, అక్టోబరు 8, ప్రభాతవార్త

పథకాలు చేనేతలవి..మేతలు నేతలవి అన్న చందంగా తయారైంది చేనేత కార్మికుల పరిస్థితి. ప్రభుత్వాలు చేనేతలకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టామని ఉపన్యాసాలు ఊదరగొడుతున్నా అవి కార్మికుల కన్నీరు ఏ మాత్రం తుడవలేక పోతున్నాయి. చేనేతలు ఆర్థిక స్వయం వృద్ధి సాధించడానికి చేనేత సహకార సంఘాలనేవి ఊపిరి పోస్తాయనుకుంటే ఆ సంఘాల్లోకి బినామీలు చేరి చేనేతలకు అందాల్సిన ఆర్థిక ఫలాలను అప్పట్లో ఆరగించేశారు. చేనేత కార్మికులు తమ ఉత్పత్తులను మార్కెట్‌కు చేసుకోవడానికి, తమ శ్రమకు తగిన ప్రతిఫలాన్ని పొందడానికి ఈ చేనేత సహకార సంఘాలు ఉపయోగపడాలి. కానీ 2009లో జరిగిన విజిలెన్స్ తనిఖీల్లో ఈ నకిలీ సహకార సంఘాల మకిలి బయట పడటంతో నిజమైన చేనేత కార్మికులు ఏ స్థాయిలో నష్టపోయారో పూర్తిగా బహిర్గతమైంది. ఒక్క యాడికి మండలంలోని 25 బోగస్ సొసైటీలు 3.78 కోట్లు రుణాలు తీసుకొని నేటికీ రూపాయి కూడా చెల్లించకపోవడంతో అవి కాస్తా వడ్డీతో రూ. 10 కోట్లకు పైగా చేరుకుందని, ఈ రుణ మొత్తాన్ని మాఫీ చేసేందుకు సన్నాహాలు పూర్తి కావస్తున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. ఈ తంతు ముగుస్తుండగానే మళ్లీ నూతన సహకార సంఘాల ఏర్పాట్లకు తెర తీశారు.

ఆనాడు బోగస్ సొసైటీలపై అధికారులను నిలదీస్తున్న చేనేత కార్మికులు(ఫైల్)

నాటి సహకార సంఘాల్లో బినామీల సునామీ..!

2009కి పూర్వం యాడికి మండలంలో 25 చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేసి..ఆ సంఘాల్లో తమ బంధువులు, కుటుంబ సభ్యులను సభ్యులుగా చేర్చుకొని బ్యాంకుల నుంచి భారీగా రుణాలు పొందారు. ఒక్కో సంఘం రూ. 4 లక్షలు మొదలు కొని రూ. 32 లక్షల వరకు స్థానిక ఏడీసీసీ బ్యాంకులో రుణాలు పొందారు. 2009లో జిల్లా వ్యాప్తంగా 126 సంఘాలపై విజిలెన్స్ తనిఖీలు జరపగా యాడికిలో 25 సంఘాలపై తనిఖీలు జరిపారు. ఈ సంఘాలు మొత్తం ఏడీసీసీ బ్యాంకులో రూ. 3.78 కోట్లు రుణాలు తీసుకొని ఉన్నాయి. ఆ రోజు నుంచి ప్రభుత్వాలు వీటిపై ఎలాంటి చర్య తీసుకోక పోవడంతో ఆ రుణాలు కూడా ఏ మాత్రం చెల్లించలేదు. దాంతో 2018 జులై నాటికి వడ్డీ మొత్తం రూ. 3.09 కోట్లకు చేరుకుంది. అసలు వడ్డీ కలిపి 2018 నాటికి రూ. 6.87 కోట్లకు చేరుకోగా..అది నేటికి రూ. 10 కోట్లకు చేరుకున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారు. సామాన్య చేనేత కార్మికుడు ఏదేని బ్యాంకులో రుణం తీసుకుంటే తిరిగి రాబట్టుకునేందుకు ఏ మార్గంలో అవకాశం దొరికితే ఆ మార్గాన్ని అనుసరించే బ్యాంకర్లు ఈ బోగస్ సొసైటీల పట్ల అవ్యాజమైన ప్రేమ చూపడంలో ఆంతర్యమేమిటో వారికే తెలియాలని కార్మికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ బోగస్ సొసైటీల వివరాలు ఏవీ తమ వద్ద లేవని, పైకి పంపించామని బ్యాంకర్లు చెబుతున్నారంటే ఆ బకాయిలు మొత్తం మాఫీ చేసే యత్నంలో ఉన్నతాధికారులు ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రారంభమవుతున్న రెండో అంకం..!

ఒకవైపు కేవలం 25 మంది మాస్టర్ వీవర్స్, వ్యాపారులు కలసి రూ. 10 కోట్ల బకాయిలకు నామం పెడుతుంటే తమను ఏ పథకం ఆదుకోవడం లేదని చేనేత కార్మికులు గగ్గోలు పెడుతున్నారు. ఇంత తంతు జరిగినా మళ్లీ సహకార సంఘాల ఏర్పాటులో పారదర్శకత లోపించడం పట్ల చేనేత జౌళి శాఖ అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 33కు పైగా నూతన సహకార సంఘాలకు ప్రతిపాదనలు రాగా తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా 14 సహకార సంఘాలకు ప్రతిపాదనలు వచ్చినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పటి వరకు యాడికిలోని ఏడీసీసీ బ్యాంకులో ఏడు సహకార సంఘాలు తమ ఖాతాలను తెరిచినట్లు తెలుస్తోంది. ఈ సహకార సంఘాల ఏర్పాటులో చేనేత జౌళి శాఖ తమ చేతివాటం ప్రదర్శిస్తోందనే విమర్శలు మూట గట్టుకుంటోంది. మొదట వచ్చిన వారికే మొదట అనే చందాన్ని పక్కన పెట్టి ఎవరు చేయి తడిపితే వారికే మొదట అనే విధంగా అనుమతులు ఇస్తున్నారనే వాదనలు వినిపి స్తున్నాయి. ఈ సహకార సంఘాల్లో సభ్యులెవరో తెలుసుకునేందుకు కూడా వీలు లేదంటూ అటు బ్యాంకర్లు, ఇటు చేనేత అధికారులు చట్టంలోని లొసుగులను సాకుగా చూపుతున్నారు. దీంతో సంఘాల పేరుతో మరోసారి బినామీల సునామీకి తెరతీస్తున్నట్లు తెలుస్తోంది.

చేనేతలే సమిధలా..!

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతలకు ఏ పథకాన్ని ప్రవేశపెట్టినా అవి క్షేత్రస్థాయిలో ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చడం లేదు. చేనేతల పేరుతో దళారులు, అధికారులు, పాలకులు తమ జేబులు నింపుకుంటూ వారినే సమిధలు చేస్తున్నారు. నూతన సంఘాల ఏర్పాటు సమయంలోనైనా చేనేత కార్మికులతో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి పారదర్శకంగా సంఘాల్లో సభ్యులను చేర్చుకుంటే మంచిదని చేనేత కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. తమకు అనుకూలురైన కొందరు వ్యక్తులకు మాత్రమే సమాచారం ఇచ్చి నూతన సంఘాల ఏర్పాటులో అధికారులు గోప్యత పాటించడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. 100 మంది సభ్యులున్న సంఘం తన మూలధనం వాటా రూ. 500 నుంచి రూ. 2,500 లుగానూ, 50 మంది సభ్యులున్న సంఘం రూ. 1,000 లు నుంచి రూ.5,000 లుగానూ చెల్లించేలా నూతన సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వం జీవో విడుదల చేసినట్లు సమచారం. ఒక్క యాడికిలోనే 2,500 మంది కార్మికులుండగా కనీసం 25 సంఘాలు ఏర్పాటు చేయాల్సి ఉందని, కేవలం 3 సంఘాలు మాత్రమే ప్రతిపాదనలు పొందినట్లు తెలుస్తోంది. సంబంధిత అధికారులు ఈ సారైనా పారదర్శకంగా వ్యవహరించి అసలైన కార్మికుల ప్రయోజనాలు కాపాడేలా చూడాలని పలు కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి.

పెండింగ్ లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలి

రీ సర్వే మరియు భూసేకరణ పనులపై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ సమీక్ష

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 8 ప్రభాతవార్త

జిల్లాలో రిసర్వేమూడోవిడత పనులు మరియు వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో ఆర్‌డిఓలు, మండల తాసిల్దార్లు, మండల గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలతోవీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా జిల్లాజాయింట్ కలెక్టర్ సమీక్షిస్తూ క్షేత్రస్థాయిలో భూసమస్యలుపరిష్కరించడంలో రెవెన్యూ సర్వే అధికారులు సమన్వయంతో పెండింగ్ లో ఉన్నపనులనుపూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి భూ సమస్యలపై వినతులను స్వీకరించిన నేపథ్యంలోవాటిపరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా భూమి రికార్డులలో సవరణలో మరియు పెండింగ్ ఉన్నమ్యూటేషన్ దరఖాస్తులు, సిటిజన్ సర్వీసెస్ కు సంబంధించిన దరఖాస్తులను క్షుణ్ణంగాపరిశీలించిసకాలంలోనే వాటి పరిష్కార మార్గాలు చూపాలన్నారు. ఈ విషయంలో సంబంధిత రైతులు రెవెన్యూ, సర్వే అధికారులనుసహకరించాలని తెలిపారు. రెవెన్యూసమావేశాలలో వచ్చినదరఖాస్తు లతోపాటు పెండింగ్‌లో ఉన్నఅన్ని మ్యుటేషన్ దరఖాస్తులనుపరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో విఆర్వోలు విలేజ్ సెక్రటరీల నుండి ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలన్నారు. రీసర్వేలోభాగంగాకొత్తసమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. ప్రభుత్వ భూములను అసైన్డ్ భూములను గుర్తించాలని ఆదేశించారు. అనంతరం భూసేకరణకు సంబంధించి రైల్వే ప్రాజెక్టు, సోలార్ ప్రాజెక్టులు నేషనల్ హైవేలకుసంబంధించిభూసేకరణ పనులపైజాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా రాయదుర్గం, కళ్యాణదుర్గం నర్సాపురం బెలుగుప్ప నరసాపురం డి హీరేహాళ్ ఓబులాపురం గుత్తి బస్నేపల్లి గాంధీనగర్ చట్నేపల్లి రైల్వే ఆర్ఓఆర్ తాడిపత్రి గన్నే వారి పల్లి రైల్వే పనులు అలాగే గార్లదిన్నె కనుమపల్లి ఏపీఐసీసీ పనులకు సంబంధించి భూసేకరణ వివరాలను రెవెన్యూ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. నేషనల్ హైవే 544డి మొదటి విడత, ఎన్ హెచ్ 42,ఎన్హెచ్67లలో పెండింగ్ లో ఉన్న భూషకన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని అలాగే పెండింగ్లో ఉన్న నష్టపరిహారం చెల్లింపులను త్వరగా తిను పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు తమ పరిధిలో ఉన్న భూసేకరణ పనులకు సంబంధించి సంబంధిత తాసిల్దారులతో సర్వేర్లతోసమావేశాలునిర్వహించి నివేదికలు సమర్పించాలన్నారు అర్బన్ లింక్ ఎన్ హెచ్ 42కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కోర్టు పనులను పూర్తి చేయాలని తాసిల్దారును జాయింట్ కలెక్టర్ఆదేశించారు. ఈ సమావేశంలో ల్యాండ్ సర్వే ఏడి రూప్లనాయక్, భూసేకరణ విభాగం సూపరిటెండెంట్ రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

జేశాప్ క్రికెట్ టోర్నీ విజేత చిత్తూరు జట్టు

- జర్నలిస్టుల ఒత్తిడిని తగ్గించేవి క్రీడలే - బహుమతుల ప్రదానోత్సవంలో ఎమ్మెల్యేలు, జెడ్పి చైర్మెన్

విజేత చిత్తూరు జట్టుకు ట్రోఫి అందిస్తున్న ఎమ్మెల్యేలు, రన్నర్స్ కు ట్రోఫీ అందిస్తున్న ఎమ్మెల్యేలు.

అనంతపురం సిటీ .అక్టోబర్ 8.ప్రభాతవార్త

జేశాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి జర్నలిస్టు క్రికెట్ లీగ్ పోటీలలో చిత్తూరు జిల్లా జట్టు విజేతగా నిలిచింది. ఆర్డిటీ క్రీడా మైదానంలో వెస్ట్ గోదావరి చిత్తూరు జట్ల మధ్య జరిగిన ఫైనల్ లోచిత్తూరు జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్స్ లో చిత్తూరు వర్సెస్ వెస్ట్ గోదావరి తలపడ్డాయి. వెస్ట్ గోదావరి 166 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ చేసిన చిత్తూరు జట్టు 83 పరుగులు ఉన్న సమయంలో వర్షం పడ్డంతో డక్వర్త్ లూయిస్ ప్రకారం చిత్తూరు జిల్లా జట్టు మూడు పరుగుల తేడాతో విజయం సాధించింది. జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే లు అలిమినేని సురేంద్రబాబు, ఎమ్మెస్ రాజు,పల్లె సిందూరా రెడ్డి,జేసీ అస్మిత్ రెడ్డి.బండారు శ్రావణి.జెడ్పి చైర్మెన్ బోయ గిరిజమ్మ.మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

మిగతా 4లో...

చౌకధాన్యపు డిపోలను తనిఖీ చేసిన తహశీల్దారు అనిల్‌కుమార్

బెలుగుప్ప, అక్టోబర్ 8 ప్రభాతవార్త

తూకాలను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

బెలుగుప్ప మండల పరిధిలో నర్సాపురం-15, రమణేవల్లి-13 చౌకధాన్యపు డిపోలను మండల తహశీల్దారు అనిల్‌కుమార్ అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. బియ్యం,జొన్నలు, చెక్కెర సరుకులను సంబంధిత రికార్డులను పరిశీలించి లబ్దిదారులకు తూకాలలో తేడా ఏమైనా ఉందా లేదా అని పరిశీలించి లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నారాలేదా అనిఅడిగారు. అనంతరం సక్రమంగా 1వ తేది నుంచి 15వ తేది వరకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి రాజశేఖర్, స్టోర్‌డీలర్లు శారదమ్మ,గీత,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అథ్లెటిక్స్‌పోటీలకు బ్రహ్మసముద్రం విద్యార్థిని ఎంపిక

బ్రహ్మ సముద్రం అక్టోబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జీ శకుంతల

సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్ 19 విభాగంలో బ్రహ్మసముద్రం మండల జూనియర్ కళాశాల విద్యార్థిని జి. శకుంతల 100 మీటర్ల పరుగు పందెం ,లాంగ్ జంప్ మరియు త్రిపుల్ జంప్, మూడు విభాగాలలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ సుబ్బరత్న మేడం గారు పీ ఈ టి ఇబ్రహీం తెలియజేశారు. ఈ విద్యార్థిని త్వరలో తూర్పుగోదావరి జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు పాల్గొంటుందని తెలియజేశారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అర్చన, వెంకట్ నారాయణ, రవికుమార్ మరియు పాఠశాల విద్యార్థులు శకుంతలను అభినందించారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం అక్టోబర్ 8 ప్రభాతవార్త

ఇటీవల జరిగిన బదిలీల్లో ఎంపీపీ ఎస్ పైదొడ్డి పాఠశాల నుండి బదిలి అయిన ఉపాధ్యాయురాలు వరలక్ష్మి నీ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ మండల కన్వీనర్ శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వరలక్ష్మి పాఠశాలలో ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహించారని కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు సంతే కొండాపురం సర్పంచ్ మల్లెల వనిత మల్లీ ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాయిరాం,శ్రీరామ్ ల్లీ చైర్మన్ నగేష్ లలి తతెలుగుదేశం నాయకులు శివ యాదవ్ మాజీ ఆయకట్టు సర్పంచ్ నాగప్ప ఆకట్టు ఉప సర్పంచ్ నరసయ్య గౌడ్ ఉమాపతి వీరేష్ రెడ్డప్ప నరసింహులు అమర లింగారెడ్డి నవీన అమరేష్ లోకేష్ వెంకటేశులు గోవిందప్ప గోవిందప్ప గంగూరి శివన్న వట్టప్ప వీరకంచ నరసింహులు బసవరాజు నాగార్జున ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సంగప్ప,శ్రీరాములు, నాయుడు,రామాంజనేయులు, సరస్వతి,మేఘన,రేణుక తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పిలో భారత వైమానికదళ దినోత్సవం.

విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

కుందుర్పి అక్టోబర్ 8 ప్రభాతవార్త

కుందుర్పి మండల కేంద్రమైన కుందుర్పి లో శ్రీరాధాస్వామి విద్యాలయంలో బుధ వారం భారతవైమాని కదళ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వ హించారు. స్థానిక రాధాస్వామి విద్యాల యం ఇంగ్లీష్ మీడి యం పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు శ్రీమతి సుశీలరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పలురకాల విన్యాసాలు నిర్వహించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ దేశ రక్షణలో భారత వైమానికదళ ప్రత్యేకతను పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగనాయకులు,మారుతి, ధీలిప్, హనుమంతరాయుడు, యమిని, ఉమాదేవి, హరిత, తేజేస్విని, మోనిక, ప్రతిభ, వీరదేవి,కేరళ టీచర్స్ ప్రణీత దయల్,షైనీదయల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి

ఏపీటీఎఫ్ శెట్టూరు మండల శాఖ డిమాండ్

భారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

కళ్యాణదుర్గం టౌన్. అక్టోబర్ 8 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సెట్టూరు మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగినది. రెండు రోజుల సభ్యత్వ నమోదులో భాగంగా 202 సభ్యత్వాలు నమోదు కావడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ఏపీటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మల్లికార్జు న మురళీ గారు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తూ ఉపాధ్యాయుల వృత్తిపర సేవల పట్ల ముందు వరుసలో ఉంటుందని, నేడు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలైన పెండింగ్ డిఎ బకాయిలను, మధ్యంతర భృతి, 12వ పిఆర్సి ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మయ్య ,జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు ఈరన్న, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రవి, ఏపిటిఎఫ్ సీనియర్ నాయకులు ఎర్రి స్వామి, బాలాజీ కుమార్,సంగప్ప, బషీర్ అహ్మద్ నాయకులు, బొగ్గుల రామకృష్ణ, వీరభద్ర, గంగిరెడ్డి, నగేష్,సిద్ధ గంగప్ప, తిప్పే స్వామి, వన్నూరు స్వామి, విష్ణువర్ధన్, మోహన్, ఉమా మహేష్, ముదిరాజు వన్నూరు స్వామి రామకృష్ణ, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ. 2,01,116 విరాళం

విరాళా మందిస్తున్న రమణ కుటుంబీకులు

హిందూపురం అక్టోబర్ 8 ప్రభాతవార్త

పట్టణంలోని గాంధీ సర్కిల్లో నిర్మితమవుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రమణ, షీలా దంపతుల కుమారుడు డాక్టర్ నిహాల్ రూ. 2,01,116/ నగదును విరాళంగా బుధవారం అందజేశారు. ఆలయ శాశ్వత సభ్యత్వం పొందారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు నిమ్మకాయల రాము, రాఘవేంద్ర, అమర్ మొదలగు వారు పాల్గొన్నారు.

బార్ అండ్ రెస్టారెంట్ ను తొలగించండి

హిందూపురం టౌన్ అక్టోబర్ 08 ప్రభాతవార్త



వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

హిందూపురం పట్టణంలోని సువర్ణ భారతి జూనియర్ కళాశాల, గోశాలకు సమీపంలో బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం జరుగుతోంది దీనివల్ల విద్యార్థులకు మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని వెంటనే అక్కడ ఏర్పాటు చేసే బార్‌అండ్ రెస్టారెంట్ ను మరొకచోటికి మార్చాలని బుధవారం పిడిఎస్యు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థిసంఘం ఆధ్వర్యంలో విద్యార్థిసంఘం నాయకులు తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సింహమూర్తి మాట్లాడుతూ బారండ్ రెస్టారెంట్ ను ఇక్కడి నుంచి తొలగించకుంటే తీవ్రస్థాయిలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు నిబంధనలు ఉల్లంఘిస్తూ అధికారులు అనుమతి ఇచ్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తేజ, గౌరీ శంకర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ గంగప్పకు సన్మానం

హిందూపురం టౌన్ అక్టోబర్ 08 ప్రభాతవార్త

ఎంఈఓను సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం మండల విద్యా శాఖ అధికారి గంగాప్పకు బుధ వారం ఎంఈఓ ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఎంఈఓ గంగప్ప ఇటీవల విజయవాడలో తెలుగు మాధురి, గుర్రం జాషువ అవార్డులు అందుకున్నారు అదేవిధంగా హిందూపురం మండల విద్యాశాఖ అధికారిగా గంగప్ప 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తౌసిఫ్ అలీ ఖాన్, నందిని, లక్ష్మణ్, ప్రవీణ్, రాజశేఖర్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు పై అధికారులు ఫోకస్

కంబదూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త

కంబదూరు మండలం చెన్నంపల్లి గ్రామ వద్ద ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్ట్ పై రెవిన్యూ అధికారులు దృష్టి సారిస్తున్నారు. సోలార్ ప్రాజెక్టు కోసం ఇప్పటికే రైతుల వద్ద నుంచి 5,862ఎకరాల భూమిని అధికారులు గుర్తించారు. గత కొద్ది నెలల క్రితం నెడ్ క్యాప్ సంస్థ ప్రతినిధులు పలుమార్లు ఆ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రైతుల అభిప్రాయం సేకరించారు. ఇంకా భూములు ఇవ్వని రైతులతో రెవిన్యూ అధికారులు చర్చిస్తున్నారు. రైతుల సమస్యలను తెలుసుకొని వారికి అనుగుణంగా సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. రెండు రోజుల్లోగా కార్యచరణ సిద్ధం చేయాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాలు ఇవ్వడంతో కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత్ బాబు, తహశీల్దార్ బాలకిషన్ రైతుల అభిప్రాయాలను సేకరిస్తున్నారు. గత కొద్దిరోజుల క్రితం అనంతపురం కలెక్టరేట్ సోలార్ ప్రాజెక్ట్ విషయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రైతుల భూసమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. భూసేకరణ పూర్తయితే అనువుగా ఉన్న ఒకే చోట 1500 ఎకరాల భూ విస్తీర్ణంలో సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసే అవకాశం కనిపిస్తోంది. జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాలతో బుధవారం రోజు చెన్నంపల్లి గ్రామంలో పర్యటించిన ఆర్డీవో వసంత్ బాబు, తహశీల్దార్ బాలకిషన్ సోలార్ ప్రాజెక్ట్ కోసం భూములివ్వని రైతులతో మాట్లాడుతూ అవగాహన కల్పించారు.

సమావేశం కు అధికారులు విధిగా హాజరు కావాలి

డి.హిరెహాళ్ అక్టోబరు 8 ప్రభాతవార్త

మండల సాధారణ సర్వసభ్య సమావేశం కు ఆయా శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దాస్ నాయక్ బుధవారం తెలిపారు. డి.హిరెహాళ్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 15 న నిర్వహించడం జరుగుతుందని అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలను మూడు రోజులు ముందుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందజేయాలని ఆయన చెప్పారు. ఈ సాధారణ సర్వసభ్య సమావేశం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుపబడుతుందని ఎంపీడీవో తెలిపారు. కావున మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ పంచాయితీ సర్పంచులు, మండల స్థాయి అధికారులు అందరు తప్పక హాజరు కావలసినదిగా ఆయన కోరారు. మండల స్థాయి అధికారులు సమావేశమునకు గైర్హాజరు అయినచో జిల్లా కలెక్టర్ ఆనంతపురం వారికి నివేదిక పంపడం జరుగుతుందని ఎంపీడీవో చెప్పారు.

వాహనాల తనిఖీ

లేపాక్షి, అక్టోబర్ 8 ప్రభాతవార్త

వాహనాల లైసెన్స్‌లను పరిశీలిస్తున్న దృశ్యం

లేపాక్షి మండలంలోని చోళస ముద్రం టోల్‌గేట్ సమీపంలో బుధ వారం సాయంత్రం హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల రికార్డులను తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు రహదారి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చన్నారు. అతివేగం పనికిరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. ప్రమాదాల నియంత్రణ వాహన చోదకుల చేతిలోనే ఉందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సహజసిద్ధమైన ఆహారంతోనే మెరుగైన ఆరోగ్యం

సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ జయంతి

బుక్కపట్నం, అక్టోబర్ 08, ప్రభాతవార్త

మండల కేంద్రమైన బుక్కపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పోషణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ జయంతి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ గోపాల్ నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సహజసిద్ధ ఆహారాలైన కాయగూరలు పండ్లు, చిరు, తృణ ధాన్యాలను తీసుకోవడం వల్ల మెరుగైన ఆరోగ్యంతో ఉంటారు అన్నారు. తద్వారా పిల్లల్లో పోషణ శక్తి

సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

పెరిగి ఆరోగ్యవంతంగా తయారవుతారన్నారు. అంగన్వాడి సెంటర్లకు వచ్చే పిల్లలను దృష్టిలో ఉంచుకొని పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. అనంతరం అంగన్వాడీ సెంటర్లలో తయారుచేసిన బాలామృతాన్ని అధికారులు పరిశీలించి పిల్లలకు స్వయంగా తినిపించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను గుర్తుతెరిగి ఇంటి వద్ద చెత్తకుండీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం గర్భవతులకు సామూహిక సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసనసన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు తయారుచేసిన పౌష్టికాహారాన్ని రుచి చూసి చాలా బాగుందని కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పుష్పలత, ప్రాజెక్ట్ ఇంచార్జ్ నాగమణి, మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

వెల్లి విరిసిన సేవాభావం

అనాథ ఆశ్రమాల్లో అన్నదానాలు

హిందూపురం అక్టోబర్ 8 ప్రభాతవార్త

అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం పరిసర ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన బి.ఐ.టి కళాశాల వ్యవస్థాపక చైర్మన్ డా. పి. చంద్రమోహన్ 70వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కళాశాల తరఫున హిందూపురం పట్టణంలోని రూప శ్రీ వృద్ధాశ్రమం, శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమం, మరియు నిర్మల వృద్ధాశ్రమం లలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులకు అవసరమైన వస్తువులు, ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసి, వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి సాంత్వన కల్పించారు. ఈ సేవా కార్యక్రమాల్లో కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తన జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల డా. పి. చంద్రమోహన్ పై విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. తమ చైర్మన్ సేవా దృక్పథం, విద్యారంగంపై అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమని ప్రిన్సిపాల్ డా. ఏ. రమేష్ పేర్కొన్నారు.

జీఎస్టీ పన్నులు తగ్గింపుతో ప్రతి కుటుంబానికి, ప్రతి ఒక్కరికీ ప్రయోజనం

మీడియాతో మాట్లాడుతున్న ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

మొదటిపేజీ తరువాయి... మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరుతో దేశం మొత్తం మీద, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సామాన్యుడి కుటుంబ భారాన్ని, కుటుంబ ఖర్చులను తగ్గించే రకంగా ప్రతి వస్తువు మీద కూడా పన్నులను తగ్గించడం జరిగిందన్నారు. 28, 18, 12, 05 శాతంగా వివిధ స్లాబుల్లో ఉన్న జీఎస్టీను రెండు స్లాబులకు కుదించి ఆ రెండు స్లాబుల్లోనూ అనేక వస్తువులపై భారాన్ని తగ్గించి, తొలగించడం జరిగిందని వివరించారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబం సంవత్సరంలో వేల రూపాయలు ఆదా చేసుకునే విధంగా పన్నులు భారాలు తగ్గించబడ్డాయన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల్ని చైతన్యపర్చడానికి, నేటికీ ధరలు తగ్గాయా లేదా అన్న విషయాలను తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి పల్లె, ప్రతి కుటుంబానికి సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరుతో తగ్గించిన జీఎస్టీ పన్నుల భారంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ, రాష్ట్రంలోని చంద్రబాబునాయుడు ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో ప్రజల కోసం పని చేస్తున్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమీషనర్ హేమ, డిప్యూటీ కమీషనర్ భాస్కర్‌వల్లి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కనకదాస జయంతి రోజునే విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమం

విగ్రహవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యేని ఆహ్వానిస్తున్న కురుబ కులస్థులు

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 7, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా కంబదూరు రింగ్ రోడ్డు వద్ద ఏర్పాటు చేస్తున్న భక్త కనకదాస విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయంతి రోజున నిర్వహిస్తామని కురుబ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు బుధవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుని ప్రజా వేదికలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయను ఆహ్వానించారు. కనకదాస విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథులుగా వచ్చేలా చూడాలని ఎమ్మెల్యేని కోరారు. వీటితోపాటు జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీలకు ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి మహిళలు కలశాలతో ఊరేగింపుగా కురబల సాంప్రదాయ ప్రకారం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంత కురుబ కులస్థులకు చేనేత కార్డులు ఇప్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కురుబ కులస్థులు కోరారు.

ఎవరో చేసిన తప్పుకు అభాసుపాలైన గ్రంథాలయ అధికారి..!

-పాఠకుల రిజిస్టర్‌లో చంద్రబాబు, జగన్, పవన్ కళ్యాణ్, పరిటాల రవి, వరదాపురం సూరి పేర్లు

-రిజిస్టర్‌లోని పేర్లను గమనించి అధికారిపై అసహనం వ్యక్తం చేసిన మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, అక్టోబర్ 8 ప్రభాతవార్త



గ్రంథాలయంలోని పాఠకుల రిజిస్టర్‌లో చంద్రబాబు, జగన్, పవన్, చిరంజీవి, జూ.ఎన్టీఆర్, పరిటాల రవి, వరదాపురం సూరి పేర్లు ఉన్న దృశ్యం (వృత్తంలో)

గ్రంథాలయానికి వచ్చే ఎవరో కొందరు చేసిన పనికి గ్రంథాలయ అధికారి అభాసుపాలవ్వాల్సి వచ్చింది. గ్రంథాలయానికి వచ్చే పాఠకుల పేర్లు, సంతకాలు నమోదు చేసే రిజిస్టర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, దివంగత మాజీ మంత్రి పరిటాల రవి, మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి, మెగాస్టార్ చిరంజీవి, ప్రముఖ సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ పేర్లు ఉండటాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గమనించి ఉరవ కొండ గ్రంథాలయ అధికారి ప్రతాపరెడ్డిపై అసహనం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే...

జిల్లా గ్రంథాలయ సంస్థ పరిధిలో నడితే ఉరవకొండ శాఖా గ్రంథాలయంకు చెందిన భవనాలు శిథిలమైపోయి పాఠకులు పడుతున్న ఇబ్బందులను గ్రంథాలయ అధికారి ప్రతాపరెడ్డి ఉరవకొండలో జరిగిన ప్రజా దర్బార్‌లో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రంథాలయం శిథిలమైన విషయమై వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలను, వివిధ శాఖల అధికారులకు అందించిన వినతుల గూర్చి వివరించి నూతన భవనాలను మంజూరు చేయాలని విన్నవించారు. ఈ క్రమంలోనే మంత్రి పయ్యావుల కేశవ్ రోజూ ఎంత మంది గ్రంథాలయానికి వస్తుంటారని ప్రశ్నించగా గ్రంథాలయ అధికారి తనవద్ద ఉన్న పాఠకుల రిజిస్టర్‌ను మంత్రికు చూపించారు. ఆయన రిజిస్టర్‌ను తనిఖీ చేస్తూ దాదాపు రెండు నెలల క్రితం గ్రంథాలయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి జగన్, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, పరిటాల రవి, వరదాపురం సూరి, మెగాస్టార్ చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్ వచ్చినట్లు రిజిస్టర్‌లో పేర్లు కనబడటంతో అవాక్కై వీరందరూ పాఠకుల?.. గ్రంథాలయానికి వచ్చారా? ఇలాగేనా మీరు పనిచేసేదంటూ గ్రంథాలయ అధికారి ప్రతాపరెడ్డి, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడున్న వారితోపాటు గ్రంథాలయ అధికారి సైతం ఖంగు తినాల్సి వచ్చింది.

గ్రంథాలయ అధికారి వివరణ : ఈ విషయమై గ్రంథాలయ అధికారి ప్రతాప్‌రెడ్డిను 'ప్రభాతవార్త' వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయానికి రోజూ వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, స్థానికులు వస్తుంటారని ఎవరో ఈ పేర్లు రాసి ఉంటారని తాను, సిబ్బంది కూడా గమనించలేదని అన్నారు.

నెలవారీ నేర సమీక్షా సమావేశం - జిల్లా ఎస్పీ పి.జగదీష్

మొదటిపేజీ తరువాయి... పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్ల వారీగా కేసులు తగ్గించుకోవాలన్నారు. వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని... దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జీషీట్లు ఏమాత్రం ఆలస్యం లేకుండా ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పి ఓ సి ఎస్ ఓ కేసులు మరియు రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలన్నారు. హత్య మరియు ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని... మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కేసులకు సంబంధించిన అన్ని వివరాలను సిసిటీఎన్ఎస్‌లో విధిగా నమోదు చేయాలని ఎస్పీ ఆదేశించారు.రాత్రిపూట గస్తీ పెంచి, డైనమిక్, బీట్స్, ఆస్తి నేరాలు జరిగే ప్రాంతాలపై నిఘా పెంచి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకొని ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. రౌడీ షీటర్ల, పాత నేరస్థుల స్థితిగతులపై పరిశీలించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో విచారణ తొందరగా పూర్తిచేసి, కోర్ట్ లో చార్జిషీట్ లను నిర్ణిత సమయంలో దాఖలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ ద్వారా రోడ్డు ప్రమాద డేటాను విశ్లేషించి, ఎక్కువగా యాక్సిడెంట్లు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని... మైనర్ డ్రైవింగ్ చేసే వారికి వారి తల్లిండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి అవగాహన తేవాలన్నారు. సైబర్ సురక్ష డిజిటల్ వాహనం ద్వారా సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పేకాట, మట్కా, కోడిపందేలు మరియు చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచ

వైకల్య పింఛన్లు పునః పరిశీలనకు షెడ్యూల్

నిరసన వ్యక్తం చేస్తున్న దివ్యాంగులు

- జిల్లాలో అప్పిల్‌కు వెళ్లిన 8690కి మాత్రమే
- నాలుగు ఆస్పత్రులు ఎంపిక
- ఏర్పాట్లులో డీఆర్‌డీఏ అధికారులు నిమగ్నం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పొందుతూ పీహెచ్ శాతం తక్కువ ఉన్న పింఛన్లు రద్దు చేస్తూ ప్రభుత్వము ఇటీవల నోటీసులు జారీ చేసింది. అప్పుడు అప్పీల్‌కు వెళ్లిన 8690 మందికి పింఛన్లు పున:పరిశీలన చేయడానికి ప్రభుత్వము షెడ్యూల్‌ను విడుదల చేసింది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయడంలో డీఆర్‌డీఏ అధికారులు నిమగ్నంఅయ్యారు. జిల్లాలో 2,83,219 పింఛన్లు ఉన్నాయి. ప్రభుత్వము ప్రతినెల 1వ తేదీ రూ.125.960 కోట్లు పింఛను రూపంలో నగదు పంపిణీ చేస్తుంది. అందులో 40 శాతం కంటే వైకల్యం శాతం తక్కువగా ఉండడంతో వికలాంగులకు సంబంధించిన 9601 మంది పింఛన్లు తొలగిస్తున్నట్లు ప్రభుత్వము ఆగస్టులో నోటీసులు జారీ చేసింది. అయితే అందులో వంద శాతం వైకల్యం ఉన్న పింఛన్ దారులు ఉండడంతో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు పెద్ద ఎత్తున జరిగాయి. అందుకు ప్రభుత్వం స్పందించి యధావిధిగా అందరికీ పింఛన్లు పంపిణీ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే పింఛన్లు రద్దు చేస్తున్నట్లు నోటీసులు జారీ చేసిన సమయంలో అర్హులైన అభ్యర్థులు ఉంటే స్థానిక మండల ఎంపీడీవో, మునిసిపల్ కమిషనర్లకు అప్పిళ్లు చేయాలని ప్రభుత్వం చెప్పడంతో 8690 మంది అప్పిళ్లకు వెళ్లడం జరిగింది. అలా అప్పిళ్లకు వెళ్లిన పింఛన్ దారుల పింఛన్లను పునఃపరిశీలన చేయడానికి ప్రభుత్వం షెడ్యూల్‌ను విడుదల చేయడం జరిగింది. ఆ షెడ్యూల్ ప్రకారంగా ఈ 8వ తేదీ నుండి అసెస్మెంట్ క్యాంపులు ప్రతి వారంలో గురు, శుక్ర, శనివారం మూడు రోజులు నిర్వహించనుంది. అందుకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి, తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం ఏరియా ఆసుపత్రులను కూడా ఎంపిక చేయడం జరిగింది. అక్కడ ఒక ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 30 కి చొప్పున రోజుకు 120 పింఛన్లు మాత్రమే పునఃపరిశీలన చేయనున్నారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ మేరకు ప్రక్రియను మొదలు పెట్టలేమని, అందుకు ఏర్పాట్లు చేయడానికి కొంత సమయం కావాలని జిల్లా అధికారులు రాష్ట్ర అధికారులను కోరగా జిల్లా కలెక్టర్ అనుమతితో ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు. దీంతో జిల్లా కలెక్టర్ అనుమతి కోసం ప్రతిపాదనలు పంపనన్నారు. వచ్చేవారం గురు, శుక్ర, శనివారం రోజుల్లో ఈ ప్రక్రియ ను మొదలుపెట్టడానికి జిల్లా అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లు చేయడంలో అధికారులు నిమగ్నమయ్యారు.

చీనీ పంట సాగులో సాంకేతిక పద్ధతులపై రైతులకు అవగాహన

రైతులతో కలిసి చీనీ తోటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్ర వేత్తలు

శింగనమల, అక్టోబర్ 8 ప్రభాతవార్త

చీనీ పంటల సాగులో కొత్త సాంకేతిక పద్ధతులపైన, తెగుళ్లు చీడ పీడల నివారణపై మండల పరిధిలోని ఈస్ట్ నర్సాపురం రైతు సేవా కేంద్రంలోల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యాన శాఖ గుంటూరు కార్యాలయం నుంచి జాయింట్ డైరెక్టర్ మునిరెడ్డి, సీనియర్ ఉద్యాన శాస్త్రవేత్త చీనీ నిమ్మ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసరెడ్డి మూడు రోజులపాటు జిల్లాలో ఉద్యాన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలనలో భాగంగా బుధవారం మండల పరిధిలోని ఈస్ట్ నర్సాపురం, సోదనపల్లి, మట్లగొంది గ్రామాల్లో చీనీ సాగు చేస్తున్న రైతులతో ఈస్ట్ నర్సాపురం రైతు సేవా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చీనీలో నూతన సాంకేతిక పద్ధతులు వివిధ దశల్లో డ్రిప్ పర్టిగేషన్ విధానం, నీటి యాజమాన్యం, చీనీలో ప్రధానంగా వచ్చు వేరుకుళ్లు తెగుళ్లు, బంక తెగుళ్లు, శంఖు తెగుళ్లు నివారణకు, అదే విధంగా పూత పిందె రాలుట గురించి రైతులతో చర్చించారు. అదే విధంగా జిల్లా ఉద్యానశాఖ అధికారి ఉమాదేవి ఉద్యాన శాఖ ద్వారా అమలు అవుతున్న పథకాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి ఎం.శైలజా, రైతు సేవా సిబ్బంది చంద్రకళ, మునికుమార్, ఉమాదేవి, పవన్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

జిఎస్‌టి తగ్గింపుపై ప్రజలకు అవగాహన

జిఎస్‌టి కరపత్రాలను విడుదల చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యేలు

శింగనమల, అక్టోబర్ 8 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిజెఎస్‌టిని తగ్గించడం జరిగిందని, దీని వల్ల సామాన్య ప్రజలు కొనుగోలు చేసే వస్తువులపై ధరలు తగ్గుతాయని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. బుధవారం జిఎస్‌టి తగ్గింపుపై అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు బుధవారం మండల పరిధిలోని అలంకరాయునిపేట, నాయినపల్లి క్రాస్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాన్య ప్రజలపై భారం తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్‌టిని తగ్గించడం జరిగిందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శింగనమల టిడిపి రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు, మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు గోరంట్ల మారుతినాయుడు, ఆర్డిఓ, ఎంపిడిఓ భాస్కర్, తహశీల్దారు శేషారెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ విజయ్‌కుకమార్, పంచాయితీ కార్యదర్శి తిప్పేస్వామి, మాసుల్ చంద్రమోహన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఫీజుల వేధింపులకు పాల్పడుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త

ఫీజుల వేధింపులకు పాల్పడుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని బుధవారం అనంతపురం నగర శివాల్లలోని వడియం పేట గర్ల్స్ క్యాంపస్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలైనా గడవకముందే దాదాపు 80 శాతం ఫీజు కడితేనే అనుమతిస్తామని నారాయణ విద్యా సంస్థలు తల్లిదండ్రులకు ఫీజుల వేధింపులకు పాల్పడుతున్నారు. అనంతపురం జిల్లాలోని కార్పొరేట్ విద్యాసంస్థల్లో దసరా సెలవులు ముగించుకొని వచ్చే విద్యార్థులకు తప్పనిసరిగా ఫీజులు చెల్లించాల్సిందేనని లేనిపక్షంలో విద్యార్థులను మానసికంగా వేధిస్తూ వికృత కార్యానికి దిగజారుతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆర్ఐఓ గారు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. తక్షణమే ఆర్ఐఓ కార్పొరేట్ కళాశాలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కార్పొరేట్ విద్యాసంస్థల మీద నిరంతరం కార్యక్రమాలకు శ్రీకారం చూడతామని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు భీమేష్, నగర్ కమిటీ సభ్యులు సాయి కృష్ణ, శేషు, జయ, పరమేష్, శశి, ఓము, శిక్షావలి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడు చంద్రమోహన్ జయంతి

బుక్కరాయసముద్రం అక్టోబర్ 8 ప్రభాతవార్త

పంచాయితీ కార్మికులకు అన్నదానంచేస్తున్న గ్రామ సర్పంచు పార్వతి

వైసీపీ నాయకుడు దివంగతనేత మడకశిర చంద్రమోహన్ జయంతి సందర్భంగ బుదవారం ఆయన కుమారులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కుటుంభసభ్యలు నితిన్ సాయి, తరుణ్‌కుమార్, హేమేంద్ర కుమార్‌తో పాటు గ్రామ సర్పంచు పార్వతి, నివాళలర్పించి వారు మాట్లడుతూ చంద్రమోహన్ జయంతి సందర్భంగ పేద ప్రజలకు ఒక్క పూట ఆకలి తీర్చడానికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నమని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరని మనస్పూర్తిగా కోరుకుంటున్నాం, ఆయన జీవితం రాజకీయాల్లో గడిపారు కాంగ్రెస్, వైసీపిలో రాష్ట్ర బిసీసెల్ ప్రధాన కార్యదర్శిగా పార్టీ కోసం పనిచేశారని గుర్తుచేశారు..అనంతరం పంచాయితీ కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారితోపాటు అనంతపురం సర్వజన ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు దండువారిపల్లి నారాయణస్వామి, కడ్డీల వెంకటేష్, రాము, బండారు రామాంజినేయులు, వెంకటరాముడు ,మోడీ, వెంకటేష్ తదితిరులు పాల్గొన్నారు.

నకిలీ మద్యంతో ప్రాణ హాని జాగ్రత

బుక్కరాయసముద్రం అక్టోబర్ 8 ప్రభాతవార్త

గువ్వల శ్రీకాంత్‌రెడ్డి

మద్యపానం అలవాటు ఉంటే నకిలీ మద్యంతో ప్రాణ హాని ఉందని బుక్కరాయ సముద్రం మండల వైసీపీ అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుదవారం ఆయన మాట్లడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు కావస్తున్నప్పటికీ రాష్ట్రంలో విచ్చలువిడిగా నకిలీ మద్యం తయారుచేసి వైన్‌షాప్‌లకు తరలిస్తున్నారు. ఈ నకిలీ మద్యం తాగి కొందరు చనిపోయిన సంఘటనలు కూడ మనం పత్రకలు, టివిల ద్వారా తెలుసుకోవడం జరిగింది. ప్రజలారా తస్మా జాగ్రత ఎపిలో కూటమి ప్రభుత్వ మద్యం కలకలం లోకల్ బ్రాండ్ నుంచి ఇంటర్నేషనల్ బ్రాండ్ వరకు నకిలీ మద్యం ఎపిలో గ్రామాల్లో తాగునీరు దొరకదు మద్యం బెల్ట్ షాఫ్‌ల ద్వారా ఏరులై పారుతుంది. ఏపిలో మద్యం తాగితే మన ప్రాణాలమీదికి తెచ్చుకున్నట్టే జాగ్రతగా ఉండండి.

దెబ్బతిన్న సిటీ గ్యాస్ పైప్ లైన్ కనెక్షన్లను పునరుద్ధరిస్తున్న థింక్ గ్యాస్

దెబ్బతిన్న పైప్‌లైన్

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త

హిందూపూర్‌లోని హౌసింగ్ బోర్డ్ కాలనీ సమీపంలో భారతీ ఎయిర్టెల్ తరపున స్ట్రెట్ టెక్నాలజీస్ లిమిటెడ్, క్వెస్ కార్ప్ లిమిటెడ్ తరపున ఆప్టికల్ ఫైబర్ కేబుల్ వేయడం కోసం అనధికారకంగా చేపట్టిన తవ్వకం పనుల సమయంలో థింక్ గ్యాస్ (గతంలో ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ) పైర్లైన్ ప్రమాదవశాత్తు దెబ్బతిన్నందున హిందూపూర్‌లోని నగర గ్యాస్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడింది. థింక్ గ్యాస్లోని అత్యవసర ప్రతిస్పందన బృందం, ప్రభావిత విభాగాలను త్వరగా వేరుచేసి 10 నిమిషాల్లో గ్యాస్ సరఫరాను పునరుద్ధరించింది. తద్వారా ప్రజల భద్రతను నిర్ధారించటంతో పాటుగా నివాసితులకు అసౌకర్యాన్ని తగ్గించింది. బాధ్యులైన సంస్థపై అధికారి కంగా పోలీసు ఫిర్యాదు నమోదు చేసింది. అదే సమయంలో కాంట్రాక్టర్లు, పౌర పనుల ఏజెన్సీలు ఏవైనా తవ్వకం పనులు చేపట్టే ముందుగానే అధికారిక డయల్ బిఫోర్ యు డిగ్ నంబర్ 1800 2022 999 ద్వారా నగర మున్సిపల్ అధికారులకు లేదా సిజిడి కంపెనీకి ముందుగానే తెలియజేయాలని కంపెనీ కోరింది.

విద్యార్థులకు సాయి ల్ టెస్ట్ శిక్షణ కార్యక్రమం

విద్యార్థులకు సాయిల్ టెస్ట్ పై శిక్షణ ఇస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, అక్టోబర్ 08 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కురుగుంట ఏ పి యస్ డబ్ల్యు ర్ స్ బాలికల స్కూల్ లో జలాంతో సాయిల్ హెల్త్ ప్రోగ్రాములో భాగంగా 7, 8, 9 వ తరగతి బాలికలకు శిక్షణాకార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆత్మ పద్మలత ముఖ్యఅతిధిగాపాల్గొన్నారు. భూసార పరీక్ష సేకరించే విధానం, భూసార పరీక్ష ఉపయోగాలు, మట్టి నమూనాలు ఎక్కడ తీయాలి, తీయకూడదు, ఏ పంటలకు ఎంత లోతులో మట్టి నమూనాలు తీయాలి మరియు మట్టి నమూనా సేకరించే విధానం బాతకలకు తెలియజేశారు. మరియు భూసార పర్షికా కేంద్రం, అనంతపురం నుండి వ్యవసాయ అధికారి ప్రి. శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ సాయిల్ హెల్త్ కార్డ్ పోర్టల్ మరియు మొబైల్ అప్లికేషన్, సాయిల్ శాంపిల్ కలెక్షన్, సాయిల్ టెస్టింగ్ ఎక్విప్మెంట్స్, నేల ఆరోగ్యం మరియు దాని ప్రాముఖ్యత, స్కూల్ సాయిల్ హెల్త్ టీమ్ గురించి తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి, నివేదిత, ప్రిన్సిపల్, కురుగుంట, సైన్స్ టీచర్స్, ఏఈవో భాగ్యశ్రీ, ఏఈ వో గంగులప్పా, వి హెచ్ ఏ లోకేశ్వరి పాల్గొనడం జరిగింది.

సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్" పై వైద్యపర ప్రయోజనాలపై అవగాహన కల్పించాలి

- డి యం హెచ్ ఓ డా ఈ బీ దేవి

సమావేశంలో మాట్లాడుతున్న డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి

అనంతపురం వైద్యం అక్టోబర్ 8 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ సంస్కరణల కారణంగా తగ్గించిన సందర్భంగా "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది ముఖ్యంగా వైద్యచికిత్సాలు పొందుటకు నిత్యం ప్రజలు ఉపయోగించే మందులు మరియు వైద్య పరికరాలు అలాగే అత్యవసర ప్రాణాధార మందులు అందుబాటుధరలో ఉండటానికి 12 శాతం నుండి 0.శాతం కు తగ్గించారు జీఎస్టీ పూర్తిగా తాగించడం వల్ల ప్రజలకు వైద్య ఖర్చులుతగ్గ నున్నవని ముఖ్యంగా క్యాన్సర్,ఎచ్ ఐ వి, టీబీ వంటి వ్యాధులకు ఉపయోగించే 33 ప్రాణాధార మందులు పై పూర్తిగా జీఎస్టీ రద్దు చేయడం జరిగింది. అంతే కాక చిన్నారుల శిశువులకు ఉపయోగించే నాఫ్కిన్లు లైనర్లు,ఫీడింగ్ బాటిల్స్ పై. వ్యక్తిగత ఆరోగ్య బీమా అంశాలు పై కూడా జిఎస్టీ పూర్తిగా మేనహాయింపును ఇచ్చారని , అలాగే క్యాన్సర్ కారకమైన పొగాకు ఉత్పత్తులకు ప్రస్తుత మున్న జిఎస్టీ 28 శాతం నుంచి 40 శాతం కు పెంచారని దీనితో పొగాకు వినియోగం తగ్గుతుందని తద్వారా క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని తెలిపారు, జిఎస్టీ తగ్గించడం వల్ల ఆరోగ్యమెరుగు కోసం సులువుగా చికిత్సలు అందుబాటులోకి వస్తాయని ఈ సందర్భంగా డి యం ఎచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి తెలిపారు . ఈ సందర్భంగా వైద్య శాఖ అధికారులు మరియు సిబ్బంది ,డాక్టర్స్ ,సూపర్వైజరీ సిబ్బంది , ఏ యన్ యం ఆశ కార్యకర్తలు రేపటి నుండి గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి 2.0 సంస్కరణల అమలు వల్ల వైద్య రంగానికి సంబంధించిన ఆర్థిక పరమైన ప్రయోజనాలను అన్ని శాఖలతో అనుసంధానం చేసుకొని అవగాహన కల్పించవలేనని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డెమో నాగరాజు, ఎస్ ఓ మహ్మద్ రఫీ, డాక్టర్ సురేంద్ర రెడ్డి, డిప్యూటీ ఎచ్ ఈ ఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మద్యం జిల్లాలో ప్రవేశించకుండా కట్టదిట్టమైన చర్యలు చేపట్టండి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిసి నాగమద్ద

అనంతపురం వైద్యం అక్టోబర్ 8 ప్రభాతవార్త

నకిలీ మద్యం జిల్లాలో ప్రవేశించకుండా నిత్యం అప్రమత్తంగా ఉంటూ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులను ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆదేశించారు బుధవారం అనంతపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాటు సారా నిర్మూలన కార్యక్రమం నవోదయం 2.0 పై సూక్ష్మంగా సమీక్షించారు, అనంతపురము జిల్లాలోని అన్ని నాటు సారా ప్రభావిత గ్రామాలు సారా రహిత గ్రామాలుగా ప్రకటించినందున, నాటు సారా రహిత గ్రామాలుగా ప్రకటించబడ్డ గ్రామాల్లో నిరంతర నిఘా పెట్టాలని మళ్ళీ నాటుసారా నేరాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ధరల ఉల్లంఘనలు, సమయపాలన ఉల్లంఘనల పై, షాపుల వద్ద పరిసరాలు శుభ్రం లేనిచో కఠినంగా వ్యవహరించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న గ్రేవ్ క్రైమ్ , నాన్ గ్రేవ్ క్రైమ్ కేసుల్లో విచారణ త్వరతగిన పూర్తి చేసి ఛార్జిషీట్ నమోదు చేయాలన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు త్వరగా వేలం వేయుటకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే బెల్టు షాపులు నిర్మూలించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో అనంతపురము జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు ఏం.సత్యనారాయణ, జయనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

పాడిపశువులకు ఉచిత గర్భకోశ చికిత్సలు

గార్లదిన్నె అక్టోబర్ 08,ప్రభాతవార్త

పశువులకు సూది వేస్తున్న పశువుల డాక్టర్ల దృశ్యం

గార్లదిన్నె మండల కేంద్రంలోని గుడ్డాలపల్లి గ్రామం నందు బుధవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు..ఈ శిబిరానికి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారి డాక్టర్ వెంకటేష్, అనంతపురం డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ రమేష్ రెడ్డి , సింగనమల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పద్మనాభం, గార్లదిన్నె పసవైద్యాధికారి డాక్టర్ రమేష్ , పెద్దవడుగూరు మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎ రమేష్, డాక్టర్ శ్రీకాంత్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ఈ ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని అందరూ వినియోగించుకొని ఈ మందులను ఉచితంగా ఉపయోగించుకోవాలని పాడి రైతులను కోరారు.. ఏడాదికి ఒక దూడ పుట్టాలంటే పాడి పశువు ఈనిన 60 రోజులలోపు ఎద సూది వేయించాలని రైతులకు సూచించారు. కేవలం పెయ్య దూడలు మాత్రమే పుట్టే వీర్యం అందుబాటులో ఉందని, ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుంది కాబట్టి రైతులందరూ ఉచితంగా దీనిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 54 పాడిపశువులకు ఉచిత గర్భకోశ చికిత్సలు నిర్వహించారు. అనంతరం పశువులకు తగిన మందులుఉచితంగా సరఫరా చేశారు. ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవడానికి పాడి రైతులు తమపాడిపశువులను ఉత్సాహంగా ఎక్కువ సంఖ్యలో వైద్య శిరానికి తీసుకొని వచ్చి వైద్యం చేయించుకున్నారు...

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎర్రగుంట్ల విద్యార్థిని ఎంపిక

గార్లదిన్నె అక్టోబర్ 08ప్రభాత వార్త

గార్లదిన్నె మండల కేంద్రంలోని యర్రగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 9 వ తరగతి చదువుతున్న ఎ.శ్వేత మంగళవారం అనంతపురము ఆర్ట్స్ కాలేజి నందు జరిగిన అథ్లెటిక్స్ తో 800 మీటర్స్ అండర్ 19 ఎపి స్కూల్ రన్నింగ్ నందు మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యిందని పీడీ రమేష్ తెలిపారు.. ఈ నెల 13 వ తేదిన జరిగే రాష్ట్రస్థాయి పోటీలు పశ్చిమ గోదావరి జిల్లాలో పాల్గొంటారని పేర్కొన్నారు.. అనంతరం విద్యార్థిని సి. శ్వేత మరియు పి.డి. రమేష్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులుజి.గురుకుమార్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు శ్వేత ఎంపికైన దృశ్యం

పని గంటల పెంపు దుర్మార్గం

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 8 ప్రభాతవార్త

పని గంటలు పెంచుతూ రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ అన్నారు. కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో పని గంటల పెంపు విధానాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఏపీ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్మికులకు తక్కువ జీతాలు చెల్లించి, ఎక్కువ పనిచేయించుకోవాలని చంద్రబాబు ప్రభుత్వం యోచిస్తోందన్నారు. కా ర్మిక వర్గాన్ని అణచివేయాలని, దేశ సంపదను ఆదానీ వంటి వారికి కట్టబెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఉన్న బాక్సైట్లో పాడేరు ఏజెన్సీలో 30 శాతం ఉందన్నారు. అసెంబ్లీలో ఐదు గంటలు ఓపిక కూర్చోలేనటువంటి పాలకవర్గాలు సంపద సృష్టించే శ్రామిక వర్గం మాత్రం పది గంటలు 12 గంటలు 13 గంటలు పని చేయాలని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాల సవరణలో భాగంగా పని గంటలు పెంచడం చాలా దుర్మార్గమన్నారు. పని గంటలు తగ్గించాల్సింది పోయి కార్పోరేట్ వ్యక్తుల ప్రయోజనాల కోసం పని గంటలు పెంచడం ఏంటని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మన్నెల రామాంజనేయులు నాగభూషణం వెంకటనారాయణ రైతు సంఘం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాసులు, ఆజాం భాష, ఆది, స్వాతి మున్సిపల్ యూనియన్ నాయకులు ఏరి స్వామి, లక్ష్మీ నరసమ్మ, లక్ష్మీనారాయణ, వరలక్ష్మి, కుమార్ తదితరులు పాల్గొన్నారు

మ్యాజిక్ డ్రైన్ ను పరిశీలించిన పరిటాల శ్రీరామ్

అనంతపురం రూరల్, అక్టోబర్ 08 ప్రభాతవార్త

మ్యాజిక్ డ్రైన్‌ను పరిశీలిస్తున్న పరిటాల శ్రీరామ్

అనంతపురం రూరల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంలో చంద్రసాయినగర్‌లో ఏర్పాటు చేస్తున్న మ్యాజిక్ డ్రైన్ ను పరిటాల శ్రీరామ్, నరేంద్ర చౌదరి బుధవారం పరిశీలించి దాని వల్ల ఉపయోగాలు ఏమిటి ఎలా ఉందని చూసి అధికారులు అడిగి తెలుసుకున్నారు. కార్య క్రమంలో ఎంపీడీఓ దివాకర్, పంచాయతీ కార్యదర్శి మల్లి కార్జున, ఏపిఓ నాంచారమ్మ, టిఏబాలన్న, ఈఓ విజయ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ చట్ట సూర్య ప్రకాష్ , మండల క్లస్టర్ ఇంచార్జ్ రాగే మురళీమోహన్ మండల ప్రధాన కార్యదర్శి షేక్షావల్లి నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు నారాయణ స్వామి టిడిపి నాయకులు రమణ, డీసీబాబు, పూలనాగరాజు, వెంకట రాముడు, మందల శేఖర్, లక్ష్మీపతి, ప్రవీణ్ గౌడ్, గణేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

పాస్టర్ మైఖేల్ సతీమణి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, అక్టోబర్ 08 ప్రభాతవార్త

పాస్టర్ మైఖేల్ సతీమణి వైద్య ఖర్చులకు డిస్టిక్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్. రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆదేశాల మేరకు సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్, జాయింట్ సెక్

04ATP13_04ATP13.qxd 08-10-2025 PM 10:51 Page 1

టిడిపి నాయకుల కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే పరిటాల సునీత

- ఇటీవల మరణించిన, గాయపడిన కుటుంబాలకు పరామర్శ
- నేరుగా ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే సునీత
- మీకు ఎప్పటికీ అండగా ఉంటామని భరోసా

మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత దృశ్యాలు

రాప్తాడు, అక్టోబర్ 8 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలో పలువురు టిడిపి నాయకుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరిటాల సునీత అండగా నిలిచారు. ఇటీవల ప్రమాదాలు, అనారోగ్య కారణాలతో మరణించిన వారి కుటుంబాలను, గాయపడిన వారిని ఆమె పరామర్శించారు. నేరుగా గ్రామాల్లోని వారి నివాసాలకు వెళ్లి ఆర్థిక సాయం అందజేశారు. రాప్తాడు మండలం రామినేపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ గత నెల 2వ తేదీన టిప్పర్ కిందపడి మరణించారు. ఈ నేపథ్యంలో రామినేపల్లికి వెళ్లి శ్రీకాంత్ కుటుంబసభ్యులను ఎమ్మెల్యే సునీత పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. రాప్తాడు మండలం బండమీదపల్లి గ్రామానికి చెందిన క్లస్టర్ ఇంచార్జ్ మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ సుబ్బరాయుడు గత నెల 22వ తేదీన గుండెపోటుతో మరణించగా ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే సునీత పరామర్శించారు. అలాగే ఆ కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామంలో అనారోగ్య కారణాలతో మరణించిన బులగొండ దుబ్బన్న కుటుంబాన్ని కూడా ఎమ్మెల్యే సునీత పరామర్శించారు. బండమీద పల్లికి చెందిన ఆంజనేయులుకి ఇటీవల బైక్ పై వెళుతున్నప్పుడు ప్రమాదవశాత్తు కిందపడి కాలు విరిగింది. ఆంజనేయులు ఇంటికి ఎమ్మెల్యే సునీత స్వయంగా వెళ్లి పరామర్శించారు. అలాగే రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. బండమీద పల్లికి చెందిన తమ్మినేని రంగయ్య ఈనెల 6వ తేదీన కిడ్నీ సమస్యలతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శించారు. వారి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. రాప్తాడు మండలం వరిమడుగు గ్రామానికి చెందిన గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు రాంగోపాల్ 13 రోజుల క్రితం గుండెపోటుతో మరణించాడు. ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. బాధిత కుటుంబాలకు అధైర్య పడవద్దని.. తమతో పాటు పార్టీ కూడా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం వరిమడుగు గ్రామంలో వాల్మీకి విగ్రహానికి పూలమాల వేయడంతో పాటు ఓ కిరాణా దుకాణానికి వెళ్లి అక్కడ తగ్గిన జిఎస్టి ధరల ప్రకారం విక్రయాలు జరుగుతున్నాయా లేదా అన్న అంశం గురించి ఆరా తీశారు. జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగిన ప్రయోజనాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా భారం అయినప్పటికీ ప్రజల కోసం జీఎస్టీ తగ్గించారని ఎమ్మెల్యే సునీత తెలిపారు. అనంతరం కనగానపల్లి మండలం తల్లిమడుగుల గ్రామానికి చెందిన నెల్లూరి మనోహర్ గారి మాతృమూర్తి ఈ మధ్యనే అనారోగ్యంతో మరణించగా గ్రామానికి వెళ్లి మనోహర్ గారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సునీత పరామర్శించారు.

వాల్మీకి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

హెచ్.ఎల్.సి కెనాల్ నుంచి వృధాగా పోతున్న నీరు

- అక్రమంగా వేసిన పైపును తొలగించేది ఎవరు

వృధాగా పోతున్న హెచ్ఎల్సి కెనాల్ నీరు

అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో ఇందిరానగర్ సమీపంలో ముస్లిం మైనారిటీ వర్గాల చెందిన సమాధుల ప్రాంతంలో హెచ్ఎల్సీ కెనాల్ నుంచి నీరు వృధాగా మురికి కాలువల్లో కి వెళుతోంది. మురికి కాలువల ప్రాంతంలో కొందరు నిర్మాణాలు చేపట్టే సమయంలో హెచ్ఎల్సి కెనాల్ నుంచి మంచినీరు ఒక పైపు ద్వారా బయటకు వస్తుండడం స్థానికులు గమనించారు. మంచినీరే వృధాగా మురికి కాలువలో కలిసిపోతుండడం స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హెచ్.ఎల్.సి కెనాల్లో నీరు ఉండడంతో కెనాల్లో ఆ పైపులో నీరు వెళ్లకుండా ఇప్పుడు పూడ్చడం వీలు కాదు. నీరు తగ్గాకే హెచ్ఎసి కెనాల్లో తగిన మరమ్మత్తు పనులు చేపట్టాల్సి ఉంటుంది. ఇప్పుడు తాత్కాలికంగా బయట ప్రాంతంలో హెచ్ఎంసీ కెనాల్ నుంచి నీరు బయటకు వస్తున్న వైపుకు అడ్డం వేసేందుకు అవకాశాలు ఉన్నాయి. నీటిపారుల శాఖ అధికారులు, అనంతపురం కార్పొరేషన్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకొని హెచ్ఎల్సీ నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వీరశైవ లింగాయత్‌లను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలి

- శ్రీశైలం, శ్రీకాళహస్తి ఆలయాల పాలక మండళ్లలో ప్రాతినిధ్యమే లేకుండా చేయడం సరైందికాదు
- విలేఖరుల సమావేశంలో అఖిల భారత వీరశైవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు దండిన శివానంద
- రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి వినతిపత్రం అందజేత

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న అఖిల భారత వీరశైవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు దండిన శివానంద

ఉరవకొండ, అక్టోబర్ 8 ప్రభాతవార్త

ఆర్థిక, సామాజిక, విద్య, రాజకీయ అంశాల్లో చాలా వెనుకబడిన వీరశైవ లింగాయత్, లింగ బలిజ సమాజముల స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వం ఓబీసీ జాబితాలో చేర్చేలా కృషి చేయాలని అఖిల భారత వీరశైవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు దండిన శివానంద కోరారు. పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన ఇతర నాయకులతో కలిసి మాట్లాడారు. దండిన శివానంద మాట్లాడుతూ ఎన్నికలకు బీసీ డిక్లరేషన్, ఎన్నికల మ్యానిఫెస్టోలో శైవ క్షేత్రాల్లో వీరశైవులకు ప్రాధాన్యత కల్పిస్తామని, శ్రీశైలం, శ్రీకాళహస్తి క్షేత్రాల పాలక మండళ్లకు అధ్యక్షులుగా వీరశైవ లింగాయత్‌లను మాత్రమే నియమిస్తామని హామీ ఇచ్చారని అయితే ఇప్పుడు ప్రకటించిన పాలక మండళ్లలో అధ్యక్షులుగా, సభ్యులుగా ఒక్క వీరశైవుడినిగాని, జంగమ మహేశ్వరులనుగాని నియమించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు అఖిల భారత వీరశైవ మహాసభ రాష్ట్రశాఖ తీవ్రమైన విచారాన్ని వ్యక్తం చేసోందన్నారు. 2009లో రాష్ట్ర జాబితాలో బీసీలోకి (బీసీ డీ) చేర్చబడిన లింగాయత్, లింగ బలిజ కులాలను ఇంతవరకూ కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చబడలేదన్నారు. తాము రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు బొమ్మనహాల్, ఉరవకొండలో కలిసి విన్నవించడం జరిగిందన్నారు. వీరశైవ లింగాయతులు కేవలం వ్యవసాయం, వ్యవసాయ కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నారని తమ ఆర్థిక స్థితి గతులు ఇతరత్రా అంశాలను పరిగణిలోకి తీసుకోవాలని కోరారు. మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు లింగాయత్ సమాజమును ఓబీసీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర శాసన సభలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయనకు అఖిల భారత వీరశైవ మహాసభ, వీరశైవ లింగాయత్ సమాజము ధన్యవాదాలు తెలియజేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు వీరశైవ లింగాయత్‌లను ఓబీసీ జాబితాలో చేర్చే విషయమై శాసన సభలో మాట్లాడాలని కోరారు. కాగా విలేఖరుల సమావేశం అనంతరం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి దండిన శివానంద తదితరులు ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంక్షేమ సమాజం ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు పాటిల్ నాగన్నగౌడ్, అఖిల భారత వీరశైవ మహాసభ డైరెక్టర్లు గంగాధర్, మణికంఠ, సురేష్‌గౌడ్, గుంతకల్లు జంగమ లింగాయత్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నాగరాజు, ఉరవకొండ నాయకులు పి.నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

వివిధ శాఖల అధికారులతో మంత్రి పయ్యావుల కేశవ్ సమీక్ష

- కొత్త రోడ్లు నిర్మాణం, నాలుగు వరసలకు విస్తరణపై అదేశాలు

పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, అక్టోబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం రాత్రి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన తొలుత పంచాయతీరాజ్ ఎస్ఈసుబ్బరాయుడు ఇతర అధికారులతో ఉరవకొండ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి గూర్చి సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం అనంతపురం నుండి ఉరవకొండ వరకు 42వ నంబర్ జాతీయ రహదారి మరమ్మతులు, భద్రత, నాలుగు వరుసలకు విస్తరణపై ఎన్‌హెచ్ ఈఈ ఇతర అధికారులతో సమీక్ష జరిపారు.

ఎన్‌హెచ్ అధికారులకు సూచనలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసిపి జిల్లా నేతలు

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో జిల్లా వైసిపి నేతలు

అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, అనంతపురం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ లింగాల శివశంకర్ రెడ్డి, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు బి.చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రా రెడ్డి తో కలసి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ సలహాదారు, వైఎస్ఆర్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డిని, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకు ఈ సందర్భంగా వైసీపీ జిల్లా నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండించిన ఈటిఎఫ్

సుప్రీం న్యాయ మూర్తిపై దాడిని ఖండిస్తున్న ఈటిఎఫ్ నాయ కులు

అనంతపురం అక్టోబరు 08 ప్రభాతవార్త

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్‌పై చేసిన దాడిని ఎకలవ్య ట్రైబ్స్ ఫెడరేషన్ (ఈటిఎఫ్) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వై.వెంకటరామయ్య తీవ్రంగా ఖండించాడు. బుధవారం ఆయనతో పాటు నాయకులు ఈటిఎఫ్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గవాయ్ దాడి రాజ్యాంగంపై చేసిన దాడిగా అభివర్ణించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై వుందని, అత్యున్నత న్యాయస్థానంలో సనాతనధర్మం అంటూ అవమానపరచడం, రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించినట్లేనన్నారు. కుల, మత వర్గ విబేధాల పేరుతో కొందరు కుహనావాదులు కుట్రలు చేసి వర్గాల మధ్య చిచ్చుపెట్టేందుకు యత్నిస్తున్నారని, ఇలాంటివారి కోవకు చెందిన కిషోర్‌ను తక్షణం అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకుని రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈటిపి నాయకులు సాకే మల్లికార్జున, గుజ్జుల రాము, వీరా, సాకే పురుషోత్తం తదతరులు పాల్గొన్నారు.

భక్తులను ఆకట్టుకున్న భాగవత సప్తాహ కార్యక్రమం

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 8,(ప్రభాతవార్త)

నగరంలోని క్లాక్ టవర్ సమీపంలో నూతన సముదాయంలో బుధవారం జరిగిన భాగవత సప్తహ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. శ్రీ రాజ మునీంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది.. కార్యక్రమం నిర్వాహకుడు అమర్నాథ్ దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు.. భాగవత సప్తాహ కార్యక్రమంలో అనంతపురంతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి భక్తులు వచ్చి భాగవతాన్ని , ఇతర ఆధ్యాత్మిక అంశాలను పోటీపడి చదివారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తాం

-2వ రోజు ప్రజా దర్బార్‌లో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ముస్లిం మైనార్టీ నాయకులతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, అక్టోబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం 2వ రోజు ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని అర్హులైన పేదలదందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. ఉదయం మోదలు ఆయన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గం నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలను చెప్పుకోవడానికి వచ్చిన వారి సమస్యలను ఓపిగ్గా విని వివిధ సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు తగిన ఆదేశాల జారీ చేశారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై చైతన్యం తీసుకురండి

గర్ల్ చైల్డ్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

పుట్టపర్తి(కలెక్టరేట్) అక్టోబర్,8, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, గర్ల్ చైల్డ్ డే, చెత్త సేకరణ, తల్లికి వందనం, పీఎం సూర్య ఘర్, వ్యవసాయం, రెవిన్యూ లపై క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వై కొట్టి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 11న జరగబోవు " గర్ల్ చైల్డ్ డే" కార్యక్రమాన్ని చేయాలని అన్నారు. ఇందుకు సంబంధించి పాఠశాలల్లో, కళాశాలలో, వసతి గృహాలలో ముందస్తుగానే ఈనెల 10వ తేదీనే వ్యాసరచన, వక్తృత్వ తదితర పోటీలను నిర్వహించి బహుమతులను 11వ తేదీన అందించాలని అన్నారు. సదరు కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ప్రతి వసతి గృహానికి అధికారిని నియమించడం జరిగిందని వారు సదరు వసతి గృహాలను తరచూ సందర్శించి అక్కడి శానిటేషన్, భోజన ఏర్పాట్లు, మరుగుదొడ్లు, వంటగది, నీటి వసతి, భద్రత తదితరాలపై తనిఖీ చేసి నివేదికలు పంపాలని అన్నారు. ఇందుకు సంబంధించి సోమవారం సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. స్వచ్ఛతే సేవ క్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ జరుగుతుందా లేదా అన్న అంశంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే వారం నుండి శానిటేషన్ వీక్ చేయాలని అన్నారు. ఇందులో చైల్డ్ హ్యాండ్ వాష్ పై పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే వీధుల లో, ఇంటి పరిసరాలలో ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ చేయ డం, ఇంటి యజమానులతో ఫాగింగ్, బ్లీచింగ్ చేసినట్లు సంతకాలు తీసుకోవాలని అన్నారు. తల్లికి వందనం కార్యక్రమంలో జిల్లాలో 1719 అప్లికేషన్లపై పెండింగ్ అంశాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని వాటిని వెంట నే సరిదిద్ది పంపాలన్నారు. పీఎం సూర్య ఘర్ పథకా న్ని అమలు పరిచేందుకు ప్రజల్లో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు. జన్ సమర్థ మంచి పోర్టల్ అని ప్రతి ఒక్కరికి అవగాహన పరచాలని అన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ పథకాలన్నిటిని తెలుసుకొనేం దుకు, సదరు పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు సులువైన మార్గం ఉంటుందన్నారు. వ్యవసాయ అధికా రులకు నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని అన్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం వ్యవసా య భూమి ఎంత ఉండేది సరిగా ఉండేలా పాల్గొన్నారు. జిల్లాలో లకు సరిపడే ఎరువులు ఉన్నాయా లేదా స్టాక్ ఎంత ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, ఐసిడిఎస్ పిడి ప్రమీల, సిపిఓ విజయ్ కుమార్, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జేశాప్ క్రికెట్ టోర్నీ విజేత చిత్తూరు జట్టు

ఫైనల్ మ్యాచ్ కు టాస్ వేస్తున్న జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ,జేసీ అస్మిత్ రెడ్డిని సన్మానిస్తున్న జేశాప్ నేతలు

మొదటిపేజీ తరువాయి... అనంతపురం వేదికగా రాష్ట్ర స్థాయి జర్నలిస్టు క్రికెట్ లీగ్ పోటీలు జేశాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నా రు.ఈ సందర్భంగా విజేతగా నిలిచిన చిత్తూరు జట్టుకు ,రన్నర్స్ ఈస్ట్ గోదావరి జట్లకు ట్రోఫీలు,చెక్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు అన్ని వేళలా వృత్తిపరమైన ఒత్తిడిని ఎదుర్కొంటుఉంటారన్నారు.అలాంటిజర్నలిస్టుల మానసి కోల్లాసం కోసం జేశాప్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జేశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జగదీష్ ,జిల్లా అధ్యక్షులు కోనంకి రవితేజ,కమిటీ సభ్యులు కుళ్లాయప్ప, దండు శివప్రసాద్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి

ఎంపి ఎమ్మెల్యేలకు గజమాలతో సన్మానం చేస్తున్న అభిమానులు

మొదటిపేజీ తరువాయి... ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్నగా, మడకశిర ఎమ్మెల్యేగా ఎంఎస్.రాజు నా వెన్నంటి ఉండి, అలంకరాయుని పేట గ్రామానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరుకు సహాయ సహకారాలు అందించిన గొప్ప నాయకుడు అన్నారు. ఇదే స్ఫూర్తితో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తామని ఆమె పేర్కొన్నారు. అనంతరం మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచార సమయంలో తన సొంత గ్రామం ప్రజలు తెలిపిన సమస్యలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడగానే నెరవేరుస్తామని హామీ ఇచ్చిన సందర్భంగా మారుమూల గ్రామమైన అలంకరాయుని పేటకు ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, రాష్ట్ర విద్యశాఖ మంత్రి నారాలోకేష్‌కు, ఎంపి అంబికా లక్ష్మీనారాయణకు, స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, గోరంట్ల మారుతినాయుడు, టిడిపి జిల్లా మాజీ లీగల్ సెల్ కార్యవర్గ సభ్యులు యాటా వెంకట సుబ్బన్న, బిసి బాబు, మాసుల్ చంద్రమోహన్, సి.వెంకటేష్, ఆర్టిఓ, తహశీల్దారు శేషారెడ్డి, ఎంపిడిఓ భాస్కర్, డిప్యూటీ ఎంపిడిఓ విజయ్‌కుమార్, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ